అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 02 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

బడిమానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

బడి మానసిక పిల్లలు తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం పట్టణం 70వ వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య సూచీలైన మాత, శిశు మరణాల రేటు, విద్యా సూచీల డ్రాపౌట్ నిష్పత్తిలను తగ్గించాలన్నారు. ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో గర్భిణులు, బాలింతలు ఉన్న ఇంటికి వెళ్లి వాళ్ల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అలాగే బరువు తక్కువగా ఉన్న శిశువులను, రక్తహీనత కలిగి ఉన్న వారిని గుర్తించి వైద్య పరంగా అందించాల్సిన సేవలను అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగులు నిర్వర్తించే బాధ్యతలపై సంబంధిత నివేదికలను తెప్పించుకుని అంశాలవారీగా వారితో సమీక్షించారు. వైద్యం, విద్యా సూచీలు మెరుగుపడాలంటే వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక అంశాల గురించి సమాచార సేకరణ, నమోదు కీలకంఅని, పేరు వేరు శాఖల మధ్య వేరువేరు సమాచారం ఉంటే సమస్వయం లేనట్టేనన్నారు. గర్భిణీ స్త్రీలు, శిశువుల జననాలు, ఐదేళ్ల లోపు పిల్లల ఎత్తు, బరువు, ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లు వంటి వివరాలు అందరి వద్ద ఒకేలా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది పిల్లలు బడి బయట ఉన్నారని వారందరినీ కూడా పాఠశాలల్లో చేర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, స్థానిక ఎంపిడిఓ బాబా ఫక్రుద్దీన్, తహశీల్దారు శ్రీధర్‌మూర్తి, డిఎంహెచ్ఓ డా.వీరబాయి, అదనపు డిఎంహెచ్ఓ డా.యుగంధర్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యం

- ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి - జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

ఆలూరు సాంబశివారెడ్డికి, బోయ గిరిజమ్మలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం, కార్యాలయాలను ప్రారంభిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో 80 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా సిసిరోడ్డును, కమలాపురం నుంచి కృష్ణాపురం వరకు 165 లక్షల రూపాయలతో తారు రోడ్డుకు పనులు ప్రారంభించాలని ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధీజీ కలలు గన్నటువంటి గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ సచివాలయ వ్యవస్థలతో జగనన్న ప్రభుత్వం అన్ని సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామాలలోనే సచివాలయాల రూపకల్పన చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని గ్రామ సచివాలయాన్ని సిరి వరం గ్రామంలో ప్రారంభోత్సవం చేయడం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నటువంటి జగనన్న ప్రభుత్వంపై ప్రతిపక్షమైనటువంటి తెలుగు దేశం బురదజల్లేటువంటి విధంగా మాయ మాటలతో ప్రజలను తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పేటువంటి మాయమాటలు ప్రజలను నమ్మడం లేదని అందుకే మరోసారి కూడా జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించాలని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కనుమ పల్లి నరేందర్‌రెడ్డి మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నారాయణరెడ్డి, జడ్పిటిసి సభ్యులురాలు సాపట్ల సంధ్యారాణి, సర్పంచు జగన్నాథ్‌రెడ్డి, శనివారం రంగారెడ్డి వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక నిర్ణయాలతో

వైఎస్ జగన్ అడుగులు - మంత్రి

మంత్రికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం, సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల పరిధిలో చెర్లోపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్రంలో విప్లవాత్మక నిర్ణయాలతో వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ స్తానిక సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకే అందిస్తున్నామన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పరిపాలన స్ఫూర్తితో ఇచ్చిన ప్రతి హామీని వైఎస్ జగన్ నెరవేరుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు జ్యోతి, ఎంపిపి శ్రీదేవి, జడ్పిటిసి మంజునాథ్, సర్పంచు నాగరాజు, తిమ్మరాజు, ఈరన్న మాజీ సర్పంచు రమేష్, వడ్డే ముత్యాలు, ఎర్రబోరపల్లి వెంకటరమణ, హనుమంతరాయుడు, శ్యాంసుందర్ చౌదరి, శ్రీనివాసులురెడ్డి, మిద్దె సుధాకర్, టైలర్ వన్నూరస్వామి, గౌరయ్య, బాబురావు, దేవీలాల, మీసేవబాబు, ఆంజినేయులు, సోమశేఖర్, తహశీల్దారు ఫణికుమార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతి, ఎంఈఓ శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి సంధ్య కుమారి, జేఈ సురేంద్రప్రసాద్, డాక్టర్ సుమంత్, వైద్యాధికారి వేణు, కార్తికేయ, ఇంజినీర్ కాంచన, హౌసింగ్ ఎఈప్రసాద్, ఏపిఓ రమేష్, జయకృష్ణ, సదాన్నప, హార్టికల్చర్ అధికారి గౌసియా బేగం, పంచాయితీ కార్యదర్శి నరేష్‌బాబు, రుద్రన్న, అరవింద్, విఆర్ఓరాజు, ఆంజినేయులు, అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు, గ్రామ వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచెకట్టు పెద్దన్నకు

- మీ వెంటే మేమంటున్న పెద్దవడుగూరు వాసులు

- నాయకులు, కార్యకర్తల్లో ఉప్పొంగుతున్న ఉత్సాహం

ప్రజాభిమాన వెల్లువ..!

పెద్దారెడ్డికి బ్రహ్మరథం పడుతున్న పెద్దవడుగూరు ప్రజలు, ఎమ్మెల్యేకు హారతులతో ఆహ్వానం పలుకుతున్న మహిళలు

తాడిపత్రి, ప్రభాతవార్త:

నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జనంతో మమేకమవుతూ సాగుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్రకు ప్రజాభిమానం వెల్లువెత్తుతోంది. పంచెకట్టులో పెద్దన్నలా కనిపించే పెద్దారెడ్డిని తమ సొంతింటి వాడిగా భావిస్తూ మండలంలోని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వైసీపీకి పెద్దవడుగూరు మండలాన్ని పెట్టనికోటలా మార్చడంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సఫలీకృతుడయ్యారని వాదనలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోనే గాక జిల్లాలోనే చర్చనీయాంశంగా మారిన పెద్దారెడ్డి ప్రజాసంక్షేమ యాత్ర ప్రత్యర్థుల్లో ఆలోచనలను రేకెత్తిస్తోందనే విషయం చర్చనీయాంశంగా మారింది.

: 60 కి.మీ. 20 గ్రామాలు పూర్తి..!

34 గ్రామాల్లో 11 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన ఈ ప్రజా సంక్షేమ యాత్ర బుధవారం నాటికి 6 రోజులు పూర్తి చేసుకొని 20 గ్రామాలను చుట్టేసింది. ఈ నెల 26న కాసేపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర గుత్తి అనంతపురం, కొత్తపల్లి, విరుపాపురం, అవులాంపల్లి, జి.వెంకటాంపల్లి, మల్లేనిపల్లి, లక్షుంపల్లి, బందార్లపల్లి, బుర్నాకుంట, ముప్పాలగుత్తి, అప్పేచెర్ల, కదరగుట్టపల్లి, క్రిష్టిపాడు, కొండుపల్లి, భీమునిపల్లి, రావులుడికి, చింతలచెరువు, తెలికి మీదుగా బుధవారం నాటికి మేడిమాకులపల్లికి చేరుకుంది. ఈ క్రమంలో ఆయన లక్షుంపల్లి, అప్పేచెర్ల, మేడిమాకులపల్లిలో బహిరంగంగా ప్రసంగించారు. ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లోని 23,894 మందిని చేరువయ్యే ప్రయత్నం చేశారు. మరో అయిదు రోజుల్లో పెద్ద వడుగూరులో జరగనున్న భారీ బహిరంగ సభతో ఈ సంక్షేమ యాత్ర పూర్తి కానుంది.

: వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం..!

పంచకట్టుతో..చెరగని చిరునవ్వుతో.. ఆప్యాయతతో కూడిన పలుకులతో యాత్రను సాగిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పెద్దవడుగూరు మండల వాసులు అడుగడుగునా అభిమానం చాటుతున్నారు. అక్కడక్కడ ప్రత్యర్థులపై వాడిగా వేడిగా ఆయన విసురుతున్న వాగ్బాణాలను వింటున్న జనం కరతాళ ధ్వనులతో సంఘీభావం ప్రకటిస్తున్నారు. అహంకారం, అవినీతి, కూడపెట్టడం, అగౌరవంతో కూడిన ఆ గట్టునుంటారా.... అభిమానం, నిజాయితీ, కూడుపెట్టడం, సమాన గౌరవంతో కూడిన ఈ గట్టుకొస్తారా అంటూ ప్రత్యర్థి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో ఆలోచనలు

మిగతా 4 లో

అప్పు చేసి...హాస్టల్ విద్యార్ధులకు భోజనం...!

గత కొన్ని నెలలుగా మంజూరు కాని డైట్ బిల్లులు

తెలిసినా పట్టించుకోని ఆయా సంక్షేమశాఖల ఉన్నతాధికారులు

లబోదిబోమంటున్న ఎస్సీ,ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు

అనంతపురం బీసీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు అన్నం వడ్డిస్తున్న వర్కర్ (ఫైల్)

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రతి నెల డైట్ బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ గత కొన్ని నెలలుగా బిల్లులు మంజూరు కాకపోవడంతో వార్డెన్లు అప్పులు చేసి విద్యార్ధులకు భోజనం పెడుతున్నారు. ఈ విషయం ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులకు తెలిసినా కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు వార్డెన్లు వాపోతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ-85, బీసీ-113, ఎస్టీ-20 హాస్టల్స్ వున్నాయి. ఇందులో వేలాది మంది పేద విద్యార్థులు చదువుతున్నారు. కొత్తగా శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు కావడంతో ధర్మవరం ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయాన్ని గుత్తికి మార్చారు. ఈ డివిజన్ పరిధిలో పది హాస్టల్స్ వుంటే అందులో తొమ్మిది పని చేస్తున్నాయి. అలాగే పెనుకొండ ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం అయిన పుట్టపర్తికి మార్చారు. ఈ డివిజన్‌లో తొమ్మిది హాస్టల్స్ వున్నాయి. ఈ రెండు డివిజన్లలోని హాస్టల్స్‌కు డైట్ బడ్జెట్ వుంది. కానీ డిడివో కోడ్ లేకపోవడంతో గత ఎడాది జూలై నుంచి ఈ ఎడాది జనవరి వరకు డైట్ బిల్లులు మంజూరు కాలేదు. అదే విధంగా అన్ని ఎస్టీ హాస్టల్స్‌కు కూడా గత ఎడాది సెప్టెంబర్ నుంచి ఈ ఎడాది జనవరి వరకు డైట్ బిల్లులు మంజూరు కాలేదు. కావాల్సిన బడ్జెట్ కూడా రాలేదని సమాచారం. అలాగే బీసీ సంక్షేమ శాఖలోని అనంతపురం ఏబీసీడబ్ల్యూవో పరిధిలోని పలు హాస్టల్స్‌కు బడ్జెట్ లేకపోవడంతో గత నాలుగు నెలలుగా డైట్ బిల్లులు మంజూరు కాలేదు. ఇక మిగిలిన తాడిపత్రి, కళ్యాణదుర్గం, కదిరి, పెనుకొండ, ధర్మవరం, హిందూపురం ఏబీసీడబ్ల్యూవోల పరిధిలోని హాస్టల్స్‌కు కూడా డిసెంబర్, జనవరి నెల డైట్ బిల్లులు మంజూరు కాలేదని పలువురు వార్డెన్లు వాపోతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు కూడా భారీగా పెరిగాయి. మరొక వైపు పలు కారణాల వలన నెలల తరబడి డైట్ బిల్లులు మంజూరు కాకపోవడంతో వార్డెన్లు వారికి తెలిసిన వాళ్లతో వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి విద్యార్థులకు ప్రతి రోజు టిఫెన్, భోజనం పెడుతున్నారు. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు తెలిసిన కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని, దీనికి తోడుగా వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారు తమ అప్పులు చెల్లించాలని వార్డెన్లపై ఒత్తిళ్లకు గురి చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టల్స్‌కు చెల్లించాల్సిన డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఇక నుంచి కూడా ప్రతి నెల సకాలంలో చెల్లించాలని వార్డెన్లు కోరుతున్నారు. ఈ విషయంపై వార్త విలేఖరి వివరణ అడిగేందుకు బుధవారం అనంతపురం జిల్లా సోషల్ వేల్ఫేర్ డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డిని తన ఆఫీసులో అందరి ఏఎస్‌డబ్ల్యూవోల సమక్షంలో వివరణ అడగగా...నీకు ఇష్టం వచ్చింది రాసుకో అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అదే విధంగా బీసీ వేల్ఫేర్ డీడీకి ఫోన్ చేయగా ఆమె కూడా స్పందించలేదు.

డైట్ బిల్లులు వెంటనే చెల్లించాలి : ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.భాస్కర్‌రెడ్డి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో రెండు కొత్త డివిజన్లు ఏర్పాటు చేశారు. డిడివో కోడ్ రాలేదనే కారణంతో ఈ రెండు డివిజన్ల పరిధిలోని హాస్టల్స్‌కు గత ఏడు నెలలుగా డైట్ బిల్లులు మంజూరు చేయలేదు. మిగత డివిజన్లలోని హాస్టల్స్‌కు రెండు నెలల డైట్ బిల్లులు మంజూరు కాలేదు. దీంతో వార్డెన్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త డివిజన్లకు డిడివో కోడ్‌లు అలాట్ చేసి బకాయిపడ్డ డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతున్నాము.

బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాము : బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్

బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్

ఉమ్మడి అనంతపురం డివిజన్‌లో నాలుగు నెలలు, ఇతర డివిజన్లలో రెండు నెలలుగా డైట్ బిల్లులు నేటికి మంజూరు కాలేదు. దీంతో నాతో పాటు ఇతర వార్డెన్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిపడ్డ డైట్ బిల్లులను చెల్లించాలని కోరుతున్నాము.

బిల్లులు రాలేదన్న మాట వాస్తవమే : శ్రీ సత్యసాయి జిల్లా డిఎస్‌డబ్ల్యూవో శివరంగ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి డివిజన్‌లోని 9 హాస్టల్స్‌కు ఏడు నెలలుగా, కదిరి, హిందూపురం డివిజన్లలోని హాస్టల్స్‌కు రెండు నెలలుగా డైట్ బిల్లులు రాలేదన్న మాట వాస్తవమే. కొత్త డివిజన్‌కు డిడివో కోడ్ రాకపోవడంతోనే బిల్లులు చెల్లింపు జరగలేదు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తాం.

ఈ నెలలో మంజూరు అవుతాయి : డిటిడబ్ల్యూవో అన్నాదొరై

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 20 హాస్టల్స్‌కు గత ఎడాది సెప్టెంబర్ నుంచి జనవరి నెల వరకు డైట్ బిల్లులు మంజూరు కాలేదన్న మాట వాస్తవమే. టెక్నికల్ సమస్యల వలన ఆలస్యం అయింది. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కరం అయింది. ఈ నెలలో సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన డైట్ బిల్లులు మంజూరు అవుతాయని, మిగిలిన మూడు నెలలకు బడ్జెట్ లేదు. త్వరలోనే బడ్జెట్ వస్తుంది. వచ్చిన వెంటనే మంజూరు చేస్తాం.

సంక్షేమ ఫలాలు లబ్దిదారుల దరికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యం

- కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

ప్రజలతో మమేకమై వీధులలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలను వారి దరికి చేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నాడనికదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం కదిరి మున్సిపాలిటీలోని వాటర్ ట్యాంకు రోడ్డు సచివాలయం, ఏడవ వార్డు పరిధిలోని పోస్టాఫీస్ లైన్, సిమెంట్ బ్రిక్స్ లైన్, చర్చి లైన్, అడపాలం వీధిలో ఎమ్మెల్యే గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వార్డులోని ప్రతి గడపను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించ దగ్గ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేతో ప్రజలు తమ వీధులలో విద్యుత్ స్తంభాలు వేయించాలని తెలుపగా, ట్రాన్స్‌కో ఇంజినీర్‌తో మాట్లాడి అవసరమైన చోట స్తంభాలు వేయించాలని కోరారు. పొజిషన్ సర్టిఫికెట్ కావాలని కోరగా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి ఇల్లు మంజూరు చేస్తాము కాబట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు. అలాగే పలు వీధులలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కోరగా సంబంధిత మున్సిపల్ ఇంజినీర్‌తో మాట్లాడి ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు వాటర్ ట్యాంకు సచివాలయ పరిధిలో, 7వ వార్డు కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన పిమ్మట రెండు పేజీల మేనిఫెస్టోలో పొందు పర్చిన

మిగతా 4 లో

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రసన్న
మా నూతన వ్యాపార ప్రారంభోత్సవము
గంగోత్రి మినరల్స్
ఆర్.డి.ఓ. ఆఫీస్ ఎదురుగా, హిందూపురం రోడ్,
కదిరి - 515591, శ్రీ సత్యసాయి జిల్లా
గౌ॥ శ్రీ యస్.రాఘవేంద్రరావు, ఆర్.డి.ఓ.
గౌ॥ శ్రీమతి యస్.భవ్యకిషోర్, డి.ఎస్.పి. గార్ల చేతుల మీదుగా
02-02-2023వ తేదీ గురువారం మధ్యాహ్నం 12.00 గం॥లకు శుభలగ్నమందు
శ్రీ మహాగణపతి, శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి పూజలతో
కదిరి టౌన్, హిందూపురం రోడ్, ఆర్.డి.ఓ. ఆఫీస్ ఎదురుగా ప్రారంభోత్సవము జరుగును.
తామెల్లరు తప్పక విచ్చేసి మమ్ములను ఆనందింపజేయ ప్రార్థన.
విందు : మధ్యాహ్నం 12.00 గంటలకు
: ఆహ్వానించువారు :
శ్రీమతి అశ్విని మరియు శ్రీ తమ్మిశెట్టి రమేష్ రాయల్
సెల్ : 85558 55789, 90008 77964

అనూకూలమైన ఉపాధి పనులు కల్పించాలి

ఉపాధి హామీ పనులు తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 1 ప్రభాత వార్త :
మండలం నాగలాపురం గ్రామం లో మహాత్మీగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ద్వార కూలీలకు అనూకూల మైన ఉపాధి పనులు కల్పించి కూలీల సంఖ్యను పెంచాలని క్షేత్ర సహాయకుడికి ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆదేశాలు జారీచేశారు. బుధవా రం ఆయన గ్రామ పరిధిలోని ఉపాధి పనులను తనిఖీచేసి పనులకు సంబం దించిన రికార్డులను పరిశీలించి ప్రభుత్వం నిర్దేసించిన లక్ష్యం మేరకు కూలీల సంఖ్య పెరగాలని గ్రామస్థులకు ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో డ్రైజీ మురుగు నీరు తన పొలం నుండి బయటకు వెళ్ళ కుండ భూమి యజ మాని అడ్డుకట్టు వేయడంతో గ్రామస్థులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. ఎంపీడీఓ భూమి యజమానితో చర్చించి గ్రామస్థులకు ఇబ్బందుల కలుగు కుండ సమస్య పరిష్కారంకు భూమి యజమానికి నచ్చజెప్పి సమస్య ను పరిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయం తనిఖీచేసి వివిధ సమ స్యల పరిష్కారం కోసం సచివాలయంకు వచ్చే ప్రజలకు సేవలందుతున్న విషయాలను కార్యదర్శి క్రిష్ణయ్య, సిబ్బందిని విచారించి తెలుసుకున్నారు. సమస్యలతో సచివాలయంకు వచ్చే ప్రజలకు సరైన సమాదనం ఇస్తూ వారు వచ్చిని పనులు చేసిపెట్టాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

పశువైద్య కార్యాలయానికి భూమి పూజ



భూమి పూజ నిర్వహిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో బుధవారం రోజు ఉరవకొండ నియో జకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వ ర్‌రెడ్డి పశువైద్య కార్యాలయానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు సంబంధించిన కార్యాలయాలకి కూడా పశువైద్యులను ఏర్పాటు చేశారని, ఈ పశువైద్య కేంద్రానికి ఎంపి గ్రాంట్స్ కింద 20 లక్షల రూపాయ లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మమత, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగా, కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచు రమేష్‌రెడ్డి, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, ఎంపిటిసి శకుంతల భాయి, పూల ప్రసాద్, కన్వీనర్ కరుణాకరణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14 త్రోబాల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచిన ఇందు

రన్నర్‌గా నిలిచిన ఇందు

బ్రహ్మసముద్రం పిబ్రవరి 01 ప్రభాతవార్త, :
నద్యాలనందు జరిగిన 66 వరాష్ట్రస్థాయి యస్.జీ.యఫ్ అండర్ 14 త్రోబాల్ పోటీలతో రన్నర్‌గా నిలిచిన బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామ పాఠశాల విధ్యార్థిని పాలబండ్ల ఇందు రన్నర్‌గా నిలిచిన ఇందును పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ ఛైర్మెన్ పి శిల్ప గ్రామస్తులు ఇందును అభినందించారు. ప్రతి పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసంతోపాటు శరీర పిట్‌నెస్‌ను పొందాలని అన్నారు

రభీ పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి సరిత

పంటను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం పిబ్రవరి 01 ప్రభాతవార్త:
మండల వ్యావసాయాదికారి సరిత భుధవారం మండలంలోని పిల్లల పల్లి గ్రామంలోని పంటపోలాలను పరిశీలించి పంటకు అవసరమైన పోశకాలు పురుగు మందులు,ఎరువుల మోతాదును రైతులకు తెలిపారు.అనంతరం రభీలో ఈ పంట నమోదును ప్రతిఒక్కరూ చేసుకోవాల ని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వెంకట్‌నాయుడు,ఏఓ నందకిషోర్,సర్పంచ్ అదినారాయణరెడ్డి తదితరులు పాల్గోన్నారు

మీ పవిత్ర బంధం వందేళ్ళు వర్ధిల్లాలి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎన్.బండిక్రిష్టప్ప బృందం

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 1 ప్రభాత వార్త :
ఎలాండటి పొరపొచ్చలు లేకుం డ మీ వివాహ జీవితం సంతోషం గా సాగాలని మీ పవిత్ర బంధం పిల్లాపాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లా లని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను దీవించారు. బుధవారం రాయదుర్గం మండలం 74 ఉడేగోళం శ్రీ మద్దానేశ్వర స్వామి కల్యాణమండపంలో జరిగిన కేడిమి రుక్మిణి, నాగరాజు దంపతుల ఆహ్వానం మేరకు వారి జ్యేష్ట పుత్రిక కె.లక్ష్మి, బత్తల మనోహర్ వివాహ వేడుకుల్లో పాల్గొన్నారు. ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, న్యాయసలహాదారులు న్యాయవాది దాసరి రవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులు కురబ గురుమాల్ శ్రీనివాసులు, కంసాలి విజ్జి లతో కలసి నూతన వధూవరులను తలంబ్రాల అక్షింతలతో ఆశీర్వదించారు. మాంగల్యధారణ వివాహ బంధంతో ఒక్కటైన నవదంపతుల కొత్త పెళ్ళి జీవితం సుఖ, సంతోషాలతో సాగాలని వరు నూతన వధూవరులను అభినందించారు.

దంతవైద్యశాలను ప్రారంభించిన సామకోటి ఆదినారాయణ

నూతన క్లీనిక్‌లో దంతవైద్యసేవలు ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఫిబ్రవరి 01, ప్రభాతవార్త
మండల కేంద్రమైన కొత్తచెరువులోని పుట్టపర్తి రహదారిలో బుధవారం శ్రీ లక్ష్మిరాజ్ డెంటల్ క్లీనిక్‌ను సామకోటి ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ, డాక్టర్ రాజశేఖర్ ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. కొత్తచెరువు పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, వైద్యరంగం అభివృద్ధి చెందేందుకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందని ఆయన అన్నారు. మెరుగైన సేవలు అందించి రోగుల హృదయాలను గెలుచుకొని డాక్టర్ రాజశేఖర్ మంచిపేరు సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కొట్టాల శ్రీరాములు, మల్లికార్జున, ఆరవ వార్డు ఇన్‌చార్జ్ బేకరీ నాయుడు, సుధాకర్, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

మరదలు లక్ష్మిఅరుణతో పోటీకి సిద్ధం

- ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త ;
తన మరదలు లక్ష్మిఅరుణతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బళ్లారి నగరంలో తాను పోటీకి సిద్ధమని, ఈసారి బళ్లారి ఎన్నికలు బావ, మరదలి మధ్య ఆసక్తిగా ఉంటుందని, బీజేపీ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారంనాడు తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, అక్రమ మైనింగ్ కేసులో జైలుకు వెళ్లిన కారణంగా తాను 2013లో ఎన్నికల్లో పోటీ చేయలేదని, తన సోదరుడు గాలి జనార్దన్‌రెడ్డిపై ఉన్న ప్రేమతో తాను స్వచ్ఛందంగా ఎన్నికల బరి నుంచి తప్పుకున్నానని, అది ఇప్పుడు వారు తెలుసుకోవాలని చెప్పారు. వారికోసం తాను 65 రోజులు జైలుకు వెళ్లి వచ్చానని, అప్పుడు మరదలు లక్ష్మి అరుణ తనతో మీ రుణం తీర్చుకోలేనిదని చెప్పారని, అదేవిధంగా వారి కూతురు బ్రహ్మిణి కూడా చెప్పిందని, అయితే నేడు వారే తనపై పోటీకి వస్తున్నారని, అయినా తనకు కసాపురం ఆంజనేయస్వామి కృప, బళ్లారి శ్రీ కనకదుర్గమ్మ ఆశీర్వాదం, కోటమల్లేశ్వరస్వామి కటాక్షం తనకు ఉన్నదని, సోదరుల మధ్య ఇటువంటి కలహం సబబు కాదన్నారు. కొత్త పార్టీ స్థాపన చేయొద్దని తాను సోదరుడు కరుణాకర్‌రెడ్డి, శ్రీరాములు కలిసి జనార్దన్‌రెడ్డికి చెప్పామని, అయినా పట్టు వీడకుండా ఎన్నికల్లో తన ప్రత్యర్థిగా మరదలు లక్ష్మిఅరుణ పోటీకి వచ్చారని, కానీ చూద్దామని ధీమా వ్యక్తం చేశారు. తప్పనిసరిగా తనకు బీజేపీ టికెట్ ఇస్తుందని, అలా జరగకపోతే తాను స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగుతానని చెప్పారు. 2023లో కేఎంఆర్‌సీ నిధులతో బళ్లారి నగరంలోని మౌలిక సౌలభ్యాలను సమగ్రంగా అభివృద్ధి చేసే బృహత్ కార్యం జరుగుతున్నదని చెప్పారు.

సీడీలపై సీబీఐ దర్యాప్తుకు డి.కె.శివకుమార్ డిమాండ్ చేయాలి

- బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప

బళ్లారి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త ;
మాజీ మంత్రి రమేష్ జారకిహోళి కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్‌కు సంబంధించిన కొన్ని సీడీలను బహిర్గతం చేస్తానన్న అంశంపై ఆయనే సీబీఐ దర్యాప్తుకు డిమాండ్ చేయవచ్చు కదా అని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప ప్రశ్నించారు. బళ్లారిలో బుధవారంనాడు తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన తన తప్పిదం లేకుంటే కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్ సీబీఐ దర్యాప్తుకు కోరాలికదా, లేనిపక్షంలో కేపీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ అంటే కేవలం డి.కె.శివకుమార్, సిద్ధరామయ్యలు కట్టిన పార్టీ కాదు, స్వాతంత్ర్య సమరయోధులు నిర్మించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సీడీల కేసుకు సంబంధించి డి.కె.శివకుమార్ వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో కాంగ్రెస్‌కు మర్యాదలు ఉండవని పేర్కొన్నారు. డి.కె.శివకుమార్, రమేష్‌జారకిహోళే సీడీ విషయానికి సంబంధించి అడ్వాన్స్‌గా రమేష్‌జారకిహోళే ఆడియో విడుదల చేసి కాంగ్రెస్ అధ్యక్షుడి పాత్ర సీడీలో ఉన్నదన్న విషయాన్ని స్పష్టం చేశారు. సీబీఐ దర్యాప్తు చేయాల్సిందిగా రమేష్‌జారకిహోళే ఇప్పటికే డిమాండ్ చేశారు. అన్ని ఆరోపణలపై ప్రతి స్పందించే డి.కె.శివకుమార్ ఇప్పుడెందుకు మౌనం వహించారో తెలియడంలేదని చెప్పారు. ఒకానొక సమయంలో కేవలం రూ.వందకు నీలిచిత్రాలు చూపించే వ్యక్తి డి.కె.శివకుమార్ నేడు వేల కోట్ల రూపాయలకు అధిపతి ఎలా అయ్యాడని ప్రశ్నించారు. ఎన్నికల విషయంలో కాంగ్రెస్–జేడీఎస్ పార్టీలు బస్సు యాత్రల పేరిట జాతరలు చేస్తున్నారని, అవేమి ఫలించవని చెప్పారు. కేంద్రం నుంచి ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక సర్వే జరుగుతున్నదని తెలిపిన ఆయన, సామాన్య కార్యకర్తల అభిప్రాయంపై బీజేపీ అభ్యర్థుల టికెట్ నిర్ణయం జరుగుతుందని, అడిగిన వారందరికీ బీజేపీలో టికెట్ దొరకదని చెప్పారు.

శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు

నల్లచెరువు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: : మండల పరిధిలో ప్రసిద్ధగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు బుధవారం దేవస్థానంనందు ఆలయఈఓ రామాంజినేయులు, దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ నరసింహరాజు, ఆలయ ఛైర్మెన్ భాస్కర్‌రెడ్డిలు శాశ్విత హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. ఈ లెక్కింపు 29.08.2022 నుండి 01.02.2023 వరకు రూ. 2,27,573 ఆదాయం వచ్చింది. ఈహుండీ లెక్కింపులో రామచంద్ర, ఆలయ అర్చకులు ఆంజినేయులు దాస్,నాగరాజు దాస్, సూర్యనారాయణ, గంగులప్ప, భక్తాదులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మా భూమిని మాకు చూపించండి

నల్లచెరువు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కదిరికి చెందిన బాధితులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలోని పొలం 230 సర్వే నెంబర్ నందు ఒక్కొక్కరు 1.30 సెంట్లు కదిరికి చెందిన షైక్ నూర్‌బాషా నుండి కొనుగోలు చేశామని, ఇప్పటివరకు తమ భూమిని మాకు చూపించకుండా కాలయాపన చేస్తున్నాడని బాధితులు ఆరోపించారు. అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. సమావేశంలో అప్సర్, అన్వర్ ఖాన్, జాబిబుళ్ళ ఖాన్, షాకీర్, బాబాఫక్రుద్దీన్, అంజాద్,జాఫర్‌ఖాన్, సాధిక్, అలీ, నూరుల్లాఖాన్‌లు పాల్గొన్నారు.

నేడు ప్రకృతి ధర్మ క్రియ యోగం

విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ నీలిమారెడ్డి

రొద్దం, జనవరి 1 ప్రభాతవార్త : శ్రీ జీ ప్రకృతి ధర్మపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ సాయంత్రం 3 గంటలకు సానిపల్లి ఎంపియూపి పాఠశాల నందు ప్రకృతి ధర్మ క్రియా యోగం నిర్వహి స్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలిమా రెడ్డి హాజరై ఆధునిక వైద్య విధానం సనాతన భారతీయ వైద్య విధానముపై గోష్ఠి నిర్వహిస్తారు. ఆధుని క వైద్య విధానం యొక్క పరిమితులు భారతీయ వైద్య విధానాల యొక్క విశిష్టతను ఆ దిశగా ప్రకృతి ధర్మపీఠం చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రాణ యామం చేయించి వృక్షాలను పెంచాలని ప్రకృతిని కాపాడుకోవాలని సందేహం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు చంద్రశేఖర్‌గౌడ్, యూటిఫ్ నాయకులు నారాయణస్వామి, పోతులయ్య, కృష్ణా నాయక్, మోహన్‌రెడ్డి, సత్యమయ్య, నరేష్‌కుమార్, జయమ్మ, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

అనారోగ్యంతో మాజీ ఎంపిపి తండ్రి

- పరామర్శించిన బి.కె

పరామర్శిస్తున్న బి.కె

రొద్దం,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
మండలం లోని [illegible] గ్రామానికి చెందిన రొద్దం మండలం మాజీ ఎంపిపి అంజినమ్మ తండ్రి పెద్ద మంతూరు గ్రామానికి చెందిన నారాయణప్ప అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బి.కె పార్థసారథి, కన్వీనర్ లు నరహరి, సిద్ద లింగప్ప, గంగప్ప, చౌడప్ప, కిష్టప్ప, నాగరాజు, హరీష్, మురళీ, పూజారి అంజి, హనుమయ్య, తిప్పన్న డీలర్ తిప్పన్న, శ్రీరాములు, చిన్న నరసింహులు, ఓబుల నరసప్ప, గొంచి నారాయణ, వెంకటరమణప్ప, రాధప్ప, రామాంజి, శ్రీనివాసులు, రుద్రప్ప, వెంకి, సురేష్, నాగరాజు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణప్పను పరామర్శించి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కు మంగళకర విద్యార్థి ఎంపిక

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త
తమిళనాడు రాష్ట్రం పెరియర్ యూనివర్శిటీలో జరిగే హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు మంగళకర విద్యార్థి ఎంపికైనట్లు ఆ విద్యా సంస్థ కరస్పాండెంట్ సురేస్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, మంగళకర డిగ్రీకళాశాలలో బిబిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.అరవింద్ అనే విద్యార్థి శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ జట్టుకు ఎంపిక అయ్యాడన్నారు. ఈ నెల 4వ తేది నుండి 8వ తేది వరకు నిర్వహించే హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు తమిళనాడు రాష్ట్రంలోని సేలం వద్ద గల పెరియర్ యూనివర్శిటీకి హాజరవుతారన్నారు. ఎంపికైన విద్యార్థిని ఏవో జై చంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, పిటి శ్రీనివాసులు, మరియు అధ్యాపక బృందం అభినందించారు.

కళ్యాణమండపానికి భూమి పూజ

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బెస్తసంఘం నాయకులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త
పట్టణంలోని కర్ణాటక నాగేపల్లికి వెళ్ళే రహదారి ప్రక్కన గంగపుత్ర కల్యాణ మండపానికి జిల్లా బెస్తసంఘం నాయకులు భూమి పూజ చేశారు. బుధవారం సుమారు రెండు కోట్ల వ్యయంతో నిర్మించనున్న కల్యాణ మండపానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘంనాయకులు మాట్లాడుతూ,జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కల్యాణ మండపం ఏర్పాటు అయితే బెస్తలకు వివాహా వేడుకలు నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. బెస్తసంఘం ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో నిర్మించాలని ముందుకు వచ్చామన్నారు. ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బయన్న, అధ్యక్షులుజ్యోతి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కేశవ, గౌరవ సలహాదారులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెస్త చలపతి, నాయకులు సాయిరాం, జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన

విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త
మండల కేంద్రమైన కొత్తచెరువులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నక్రిష్ణారెడ్డి మరియు అధ్యాపక బృందం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో జరగనున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఉత్తమ ఫలితాల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బుధవారం కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకృష్ణారెడ్డి, అధ్యాపక బృందం ఎస్‌సి కాలనీలోని విద్యార్థుల ఇళ్ళకు వెళ్ళి పరీక్షల కొరకు సమయం వృద్ధా కాకుండా విద్యార్థులు దూరదర్శన్, అంతర్జాలములను వినియోగించకుండా చదువుకోవడానికి సమయం కేటాయించాలన్నారు. అలాగే తెల్లవారుజామున లేచి చదవడం ఆచరించేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు.

కళాశాల యాజమాన్యం కుట్రతో రిటైర్‌మెంట్ సొమ్ము రాకుండా చేశారు

- హోస్పేట థియోసాఫికల్ సొసైటీ కాలేజీ అధ్యాపకుడు భీమలింగయ్య ఆరోపణ

తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తున్న విశ్రాంత అధ్యాపకుడు భీమలింగయ్య

బళ్లారి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త ;
విజయనగర జిల్లా హోస్పేటలోని థియోసాఫికల్ సొసైటీ కాలేజీలో యాజమాన్యం దౌర్జన్యం కారణంగా తనకు లభించే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సొమ్ము రాకుండా తనకు మోసం చేశారని, జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తే తనపై వ్యతిరేకంగా కేసులు నమోదు చేస్తున్నారని, కళాశాల విశ్రాంత అధ్యాపకుడు టి.భీమలింగయ్య ఆరోపించారు. బళ్లారిలో బుధవారంనాడు పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన, ఈ సంస్థ 1918లో ప్రారంభమయ్యిందని, నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం సంస్థను రెన్యూవల్ చేయకుండా ఒకేసారి 98 సంవత్సరాల తర్వాత నియమాలు ఉల్లంఘించి 2018లో రెన్యూవల్ చేసుకున్నారని, ఇందులో సహకారశాఖ అధికారుల కుమ్మక్కు కూడా ఉన్నదని ఆరోపించారు. 2018లో పదవీ విరమణ పొందిన తనకు రిటైర్‌మెంట్ సమయంలో రావాల్సిన జీతభత్యాలు కలిపి రూ.కోటి దాకా ఉన్నదని, కేవలం తాను ప్రస్తుతం పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. రావాల్సిన బకాయిల గురించి ప్రశ్నిస్తే రూ.5 లక్షలు లంచం ఇవ్వాలని సంస్థ యాజమాన్యం అడిగిందని, అందుకు తాను నిరాకరించగా, ఇతరత్రా సమస్యలు సృష్టించి తన బకాయిలు రాకుండా నిలిపివేసిందని, ఇందులో విద్యాశాఖ అధికారుల హస్తం కూడా ఉన్నదని, తనపై వ్యతిరేకంగా కేసు నమోదు చేశారని, సదరు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భీమలింగయ్య డిమాండ్ చేశారు.

భూ పంపిణీలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

శెట్టూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : భూ పంపిణీలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నియోజకవర్గ సమావేశం కుందుర్పి లక్ష్మణమూర్తి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఉరవకొండ రాజు మాదిగ, అనంతపురం సత్యసాయి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ సమావేశాలలో మాదిగల ప్రధాన డిమాండ్ న్యాయమైన కోర్కె ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించి, వెంటనే పరిష్కరించాలి, నియోజకవర్గంలో దళితులకు స్మశాన వాటికలకు స్థలాలు చూపించి, బర్రెల గ్రౌండ్ ఏర్పాటు చేయాలి, 8వ విడత భూ పంపిణీలో దళితులకు ప్రాధాన్యత కల్పించాలి ఇండ్లు, ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు వెంటనే, ఇంటి స్థలాలు చూపించి, ఇంటి నిర్మాణం చేపట్టాలి, దళితులపై దౌర్జన్యాలు దాడులు అరికట్టి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని, పటిష్టంగా, కఠినంగా అమలు చేయాలని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు బ్రహ్మసముద్రం నాగరాజు మాదిగ, చింతరపల్లి గౌరయ్య మాదిగ, రవిమాదిగ, కొత్తూరు ఎల్లప్ప, రాజన్న, వన్నూరప్పలు పాల్గొన్నారు.

సీతారాముల ఆలయానికి ఎమ్మెల్యే విరాళం

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న వైసిపి నాయకులు

తనకల్లు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: : మండల పరిధిలోని తొట్లివారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి రూ. 50వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆ మొత్తాన్ని బుధవారం పార్టీ మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కిమటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామాంజినేయులు, గంగిరెడ్డి, నరసింహులురెడ్డి, లక్ష్మినర్సు రెడ్డి, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

ఆర్థికసహాయం అందజేస్తున్న రెడ్డిరాణి

తనకల్లు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: : మండల పరిధిలోని ఎర్రచెరువుపల్లికి చెందిన దవనం నాగభూషణ తల్లి అనారోగ్యంతో బాధపడ తున్న విషయం తెలుసుకున్న 2007 బ్యాచ్ తనకల్లు ప్రభుత్వ ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థులు రూ. 16000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ నా తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నా స్నేహితులు అందరూ కలిసి నాకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రీజ్, షబీవుల్లా, సుదర్శన్‌రెడ్డి, రాణీ, భారతి, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన

కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

గాండ్లపెంట, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: మండల పరిధిలోని రెక్కమాను గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి మారుతి మహేశ్వర ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాది నివారణపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్ఠువ్యాధి నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వైద్యాధికారి ప్రజలకుఅవగాహన కల్పించారు. ఈ కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రి అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమిస్తుందన్నారు. మనిషికి స్పర్శలేని రాగిరంగుగల మచ్చలు, మొఖం, చెవులు, ఎద, వీపు మీద నొప్పిలేని బుడగలు, కనురెప్పలు, కనుబొమ్మలు రాలిపోవుట వంటి లక్షణాలు ఉన్నట్లైతే అలాటి వారు వెంటనే తగిన వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు.కావున కుష్టువ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనికోరారు. కుష్టువ్యాధిపై ఫిబ్రవరి13వరకు గ్రామాలలో అవగాహనసదస్సులు నిర్వహిస్తాని వైద్యాధికారితెలిపారు.ఈ సదస్సులో 104 డాక్టర్ వైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, హెల్త్ సూపర్‌వైజర్ ఉపేంద్రరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్రపతి, ప్రధాని చిత్రపటాలు ఏర్పాటు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: : మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాష్ట్రపతి, ప్రదాని నరేంద్రమోదీ చిత్రపటాలను ఏర్పాటు చేయాలంటూ ఎన్‌పికుంట మండల బీజేపి అధ్యక్షులు కస్సెట్టి రామ్మోహన్ ఆద్వర్యంలో మండల వ్యాప్తంగా 100 చిత్రపటాలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీసత్య సాయి జిల్లా బీజేపి అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవ్వడం జరిగింది. అదేవిధంగా కస్తూర్బా పాఠశాల విధ్యార్థులను పలకరించి అక్కడి ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ అశోక్‌కుమార్, నరసింహారెడ్డి, ఏ.నరసింహారెడ్డి, ఎం.చంద్రమోహన్‌రెడ్డి, బాబ్‌జాన్, ఇంతియాజ్, చాను, త్రిబుల్ ఎక్స్ చాను, బావాఫక్రుద్దీన్, రసూల్, సలీం, చలపతి, మోహన్‌రెడ్డి, సీనియర్‌నాయకులు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రలో జగన్‌కు గుబులు పుట్టుకుంది

- సీఎం సొంత పార్టీలో వ్యతిరేకతను ఆపుకోవాలి - అన్ని వర్గాలు టీడీపీ వైపే

- టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్

టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాస్

అనంతపురం అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత పార్టీలో వ్యతిరేకతను ఆపుకోవాలని, సొంత పార్టీ 35 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపిలు, వైసీపీని వీడాలని ఉన్నారని కోటంరెడ్డి పేర్కొన్నారని, వైసీపీలో అసంతృప్తిలో ఉన్నారని జగన్ ముందు సొంత పార్టీని చక్కదిద్దుకోవాలని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ హితవు పలికారు. బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ భూస్థాపితం అయ్యే రోజులు దగ్గర పడ్డాయని, లోకేష్ పాదయాత్రలో జగన్‌కు గుబులు పుట్టుకుందని అన్నారు. లోకేష్ పాదయాత్రపై అవాకులు చవాకులు పేలడం ఆపి సొంత పార్టీలో ఎమ్మెల్యేల తిరుగుబాటు ఆపుకోవాలన్నారు. రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గం టీడీపీ వైపే ఉందని అ లాగే క్రిష్టియన్ మైనార్టీలు కూడా చంద్రబాబు నాయకత్వం కోరుకుంటున్నారనే సత్యం గ్రహించాలన్నారు. వైసీపీలో తిరుగుబాటు ఎమ్మెల్యేలు చంద్రబాబుతో కలవనున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజాభి మానంతో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 15 స్థానాలకు పరిమితం అవుతు ందని, టీడీపీ 160 స్థానాల్లో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

వ్యక్తిగత ఆదాయంపై 8 లక్షల వరకు పన్ను రహితంగా మార్చాలి

- గత 9 సంవత్సరాల్లో వ్యక్తిగత ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితి పెంచింది కేవలం 5కం వేలే

- ఇది ఉద్యోగ వ్యతిరేక బడ్జెట్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వ్యక్తిగత ఆదాయంపై పన్ను మినహాయింపును ఈ ప్రభుత్వం వచ్చిన 9 సంవత్సరాల కాలంలో కేవలం 5లక్షలు మాత్రమే పెంచడం బాధాకరం అని ఇది ప్రభుత్వ ఉద్యోగులపై ఈ ప్రభుత్వ విధానానినిక నిదర్శనం అని ఉద్యోగులు భావించాల్సి వస్తుందని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్‌రావు ఒక ప్రకటన లో తెలిపారు.

8 లక్షల ఆదాయంలోపు ఉంటే వారిని ఆర్థికంగా వెనుకబడిన వారుగా పేర్కొంటూ వ్యక్తిగత ఆదాయం మూడు లక్షల దాటితే పొన్నువే య టం బాధాకరమని, పన్ను మినహాయింపు పరిమితిని ఎనిమిది లక్షల వరకు పెంచాలని కోరారు. సిపిఎస్ ఉద్యోగులకు 2016లో 50 వేల వరకు అదనపు మినహాయింపు పరిమితిని ఇచ్చారని ఏడు సంవత్సరాలు తర్వాత కూడా ఇంకా అదే పరిమితిని ఉంచటం భాష్యం కాదన్నారు. ప్రతి ఉద్యోగి తన వ్యక్తిగత ఆదాయంలో పది శాతంపైన తిరిగి చెల్లించేలా పన్ను స్నాఫ్లు ఉన్నాయని, దేశంలో పెట్టుబడిదారులు కార్పోరేటర్ నుంచి కూడా ఇంత మొత్తంలో పనులు వసూలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

డ్రిప్పు, స్ప్రింక్లర్ల కొరకు ఆర్‌బికెలలో రిజిష్టర్ చేయించుకోండి - ఏఓ చిన్నమ్మ

పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

ఆర్‌బికెల్లో రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా డ్రిప్, స్ప్రింక్లర్ల కొరకు రైతులు సంబంధిత ఆర్‌బికెలలో రిజిస్ట్రార్ చేయించుకోవాలని ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె మండల పరిధిలోని ఆకులేడు రైతు భరోసా కేంద్రం పరిధిలో పప్పువనగలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కె.రామిరెడ్డి సన్/ఆఫ్ రామచంద్రారెడ్డి పొలంలో 5:5 విస్తీర్ణంలో జెజి-11 రకం 5.999 కేజీల దిగుబడి వచ్చిందని, హరీష్‌రెడ్డి/సూర్యనారాయణరెడ్డి 5:5 విస్తీర్ణంలో ఎన్‌బిఇజి 452 నంద్యాల శాస్త్రవేత్తలు సూచించిన రకం 3.65 కెజిల దిగుబడి వచ్చిందని, రాజేశ్వరి/రవిచంద్రారెడ్డి 5:5 విస్తీర్ణంలో జెజి-11 రకంలో 3.510 కెజిల దిగుబడి వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

అనంతరం ఆకులేడు రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి వ్యవసాయ సిబ్బందితో మాట్లాడుతూ.. పిఎం కిసాన్ ఇకెవైసి పెండింగ్‌ఉన్న వారిని గుర్తించి పూర్తి చేయాలని, రబి సీజన్‌లో పంట సాగు చేసిన రైతులందరికీ క్రాప్ బుకింగ్ చేయించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలకు హాజరైన భవాని రవికుమార్

శుభ కార్యక్రమంలో పాల్గొన్న భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త

జనసేన కార్యకర్తల కష్ట సుఖాల్లో భాగం పంచుకుంటూ జన సైనికులందరినీ కుటుంబ సభ్యులుగా భావించే జనసేన కార్య నిర్వాహఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అనంతపురంజనసేన నాయకుల ఇంట జరిగిన పలు శుభ కార్యక్రమాలకు బుధవారం హాజరయ్యారు. అందులో భాగంగా శారద నగర్ వివేకానంద ధ్యాన మందిరంలో జనసేన జిల్లా కార్యదర్శి కోన చంద్ర ఆహ్వానం మేరకు వారి సోదరులు భార్గవ్, ప్రవల్లికల వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అలాగే జనసేన నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేశ్వర్లునూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు హాజరై వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా భవాని రవి కుమార్‌ను మేదర వెంకటేష్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మా నించారు. జనసేన నాయకులు రొళ్ల భాస్కర్, కోన చంద్ర, కమటం వెంకట నారాయణ, ఇమామ్ హుస్సేన్, జనసేన నాయకులు రొళ్ల భాస్కర్, కోన చంద్ర, కమటం వెంకట నారాయణ, ఇమామ్ హుస్సేన్, టీఎన్ అంజి, జయ కృష్ణ, నౌషాద్, జిల్లా కార్యక్ర మాల కమిటీ సభ్యులు మధు, జిల్లా నాయకులు నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ విభాగాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

పోలీస్‌కమాండ్ కంట్రోల్ విభాగాలను పరిశీలిస్తున్న ఎస్పీ

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు సత్వరంగా మెరుగైన సేవలు అందించేందుకు దోహదం చేస్తున్న అనంతపురం పోలీసు కమాండ్ కంట్రోల్ విభా గాలలో భాగంగా ఈ సర్వే లె న్స్, టెక్నికల్ వింగ్, డయల్- 100, జిల్లా స్పెషల్ బ్రాంచి, కమ్యునికేషన్ కార్యాలయాలను జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప పరిశీలించారు. ప్రతి విభ్యాగానికి వెళ్లి అక్కడ ఉన్న పరికరాలను, స్బిబంది పనితీరులను సమీక్షించారు. ఈ సర్వేలెన్స్‌కు అనుసంధానం చేసిన మ్యాట్రిక్స్ కెమెరాలు, పోలీసులు అమర్చిన సిసి కెమెరాల పనితీరు, నిర్వహణను అడిగి తెలుసు కున్నారు. ఈ సర్వేలెన్స్, టెక్నికల్ వింగ్, దయ ల్-100, జిల్లా స్పెషల్ బ్రాంచి, కమ్యునికేషణ్ విభాగాలు పటిష్టంగా పని చేసేలా నిరంతరం సిద్దంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు ఎస్ బి సిఐ చక్రవర్తి, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్ తదితరులు వెళ్లారు.

సంక్షేమ యాత్రకు ఎమ్మార్పీఎస్ సంఘీభావం

ఎమ్మెల్యేకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దవడుగూరు,ప్రభాతవార్తః ప్రజల సంక్షేమమే పరమావధిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మం డలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు యాడికి మండల ఎమ్మా ర్పీ ఎస్ నాయకులు తమ సంఘీ భావాన్ని ప్రక టించారు. మండలంలోని చింతలచెరు వులో 6వ రోజు సాగుతున్న యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే తలపెట్టిన సంక్షేమ యాత్ర విజయవంతం కావాలని, ప్రజాభిమానం రెట్టింపు కావాలని ఎమ్మా ర్పీఎస్ నాయకులు ఆకాంక్షించారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి పల్లెపల్లెకు తిరుగుతున్న ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో అనం తపురం డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దపుల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు,సూరి, రామాంజినేయులు, ఆటో ప్రసాద్, దశపుత్రుడు, తదితరులు ఉన్నారు.

2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులకి ఊరట లభించింది - వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

.ప్రస్తుత బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2023-24 ఉన్న ఆదాయపు పన్ను రాయితీలు ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులుకు కొంత మేరకు ఊరట లభించింది అని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి రాష్ట్ర కోశాధికారి వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.వి.రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా ప్రసాద్‌రెడ్డి, సురేష్‌కుమార్, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు ఇ.సి.విశ్వనాథరెడ్డి తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్‌లో అంశాలు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులుకు 2024 సంవత్సరాల నుంచి వినియోగంలోకి వస్తాయి అని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు.

జాతీయ స్థాయికి సెలెక్ట్ అయిన అమృత హరిత

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన 66వ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ స్కూల్ గేమ్స్‌లో అనంతపురం జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి అండర్ 14 గర్ల్స్ టీం ఛాంపియన్‌షిప్, అండర్-17 గర్ల్ ్స టీం ఛాంపియన్‌షిప్, ఇందులో ఇండివిజ్వల్ ఈవెంట్‌లో ప్రతిభ కనబరిచి అండర్ 17 గర్ల్ ్స అమృత హరిత అందరూ 14 గర్ల్ ్స సుప్రియ జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఈ క్రీడాకారులకు అనంతపురం డిస్టిక్ట్ డీఈఓ కృష్ణయ్య అనంతపురం డివిజన్ డివైఈఓ పద్మప్రియ, ఎసి గోవింద్‌నాయక్, డీఈఓ ఆఫీస్ సూపరింటెండెంట్ ఆదినారాయణ, అనంతపురం డిస్టిక్ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవికుమార్, అనంతపురం డిస్టిక్ స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ ఎల్.నాగరాజు, టీం మేనేజర్ అమర్, గీత, ప్రభాకర్, పిడి నాగరాజు, మొరాజీ యాద్, వేణు, శ్రీధర్, రమేష్, శివ, ప్రసాద్ అభినందించడం జరిగింది.

జాతీయ సమైక్యత శిభిరానికి ఎంపికైన అనంత విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లు చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు బి.ప్రణీత, సమీర, అంజుమ్‌లు ఈ నెల 3 నుంచి 9వరకు మైసూర్‌లో జరుగుతున్న జాతీయ సమైక్యతా శిభిరానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ అభినందిస్తూ మీరు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లుగా అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలని మన కళాశాలకు, ఎస్‌కె యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జయలక్ష్మి, విష్ణుప్రియ, సోమశేఖర్, బాలాజీ నాయక్, గురుమూర్తి తదితర విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించారు.

అక్రమ నిర్మాణంపై చర్యలుతీసుకోండి

- మండల వైసీపీ శ్రేణులు

తహశీల్దారుకి వినతిపత్రం అందజేస్తున్న వైకాపా నాయకులు

రాప్తాడు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలోని సర్వే నెంబర్-474 (ఓల్డ్),-554(న్యూ)లో గతంలో అధికారంలో ఉన్న తెలుగు దేశం నాయకులు 1.02 సెంట్లు ఆక్రమించారని మండల వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తహశీల్దారుకు బుధవారం వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమంగా, నిబంధనలకు విరుద్దంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మించారన్నారు. 2021లో దీనిపై సదరు పంచాయితీ అధికారి వివరణ కోరగా కోర్టులో దావా వేశారు. అయితే దేవుని మాన్యంలో నిబంధనలకు విరుద్దంగా జరిగిన నిర్మాణాలను ప్రజా స్వామ్యవాదులుగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇదే విషయంపై నేడు సాక్షి దినపత్రికలో కథనం కూడా కూడా వచ్చాయన్నారు. దీనిపై తమరు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. లేని పక్షంలో మేమే స్వయంగా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలియజేస్తున్నామన్నారు. కాబట్టి తమరు వెంటనే ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని మండల నాయకులు, ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ లేక సేవల్లో జాప్యం..ఇబ్బందుల్లో ప్రజలు

తహశీల్దార్ కార్యాలయం

తహశీల్దార్ లేక ఖాళీగా ఉన్న కుర్చీ

ఆత్మకూరు ఫిబ్రవరి 1 ప్రభావార్త

ఆత్మకూరు మండల ప్రజలు తహశీల్దార్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దాదాపు రెండు నెలల నుంచి ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నాగభూషణం తన వ్యక్తగత పనిమీద దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం జరిగింది. ఇప్పటి వరకు తహశీల్దార్ విధులకు హజరుకాకపోవడంతో మండల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యమైన పనులన్నీ పెండింగ్‌లోనే ఉంటున్నాయి.తహశీల్దార్ లేకపోవడంతో ఉద్యోగులు,విద్యా ర్థులు, పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు.దీంతో ఎక్కువ శాతం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందడం లేదు.మండలం నుంచి ఉన్నతాధి కారులకు పంపే నివేదికలు గ్రీవెన్స్ దరఖాస్తులు,మ్యుటేషన్ పెండింగ్ దరఖాస్తులు పలు రకాల నివేదికలు పంపడంలో తహశీల్దార్ లేకపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతుంది.రాప్తాదు ఎమ్మెల్యే రైతులకు ఉచిత బోర్లు వెయ్యడం జరిగింది.వీటికి విద్యుత్ కనెక్షన పొందాలంటే తహశీల్దార్ విద్యుత్ దరఖా స్తులో తహశీల్దార్ సంతకాలు అవసరం,తహశీల్దార్ లేకపోవడంతో దీంతో మండల రైతులు,ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ మండల ప్రజలకు సహకరించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.మండలంలో భూసమస్యలు అధికంగా ఉండడంతో అదనపు బాధ్యతలు చూసుకోవడం ఇన్‌చార్జ్ తహశీల్దార్‌కు తలకు మించిన భారంగా మారుతుందని అధికారులు వాపోతున్నారు. ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం వర్గ రాజకీయాలకు కేంద్రం కావడంతో ఇక్కడ పనిచేయడానికి అధికారులు భయపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.వర్గ రాజకీ యాలకు దూరంగా ఉన్నప్పటికి ఏ సమయానికి ఏం జరుగుతుందో అధికారులు లోలోన అందోళన చెందుతున్నారు.ఇందుకు అధికారులు స్పందించి త్వరగా తహశీల్దార్ విధులలోకి హజరైయే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఈ మండలంలో ప్రజల సమస్యలు పేరుకుపోయి రైతులు, విద్యా ర్థులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఉన్నతా ధికారులు తహశీల్దార్ విధులకు చేరేవిధంగా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

నూతన ఎన్‌హెచ్‌ఎఐ 1033 టోల్‌ఫ్రీ 9

ప్రారంభించిన ప్రాజెక్టు డైరెక్టర్ జీవన్ లాల్ మీనా

ప్రారంభిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ జీవన్ లాల్ మీనా

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో

నేషనల్ హైవే రోడ్డులో ఎక్కడో ఒక చోట ఏదో ఒక కారణంతో యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోకుండా భారతజాతీయ రహదారుల సంస్థకు దేశ వ్యాప్తంగా 4/6/8 లేన్లుగా విభజించబడిన క్యారేజ్వేలుగా వివిధ జాతీయ రహదారులను అభివృద్ధి చేసే పనిని అప్పగించారు. జాతీయ రహదారిని 24 గంటలపాటు పర్యవేక్షించ దానికి రూట్ పెట్రోలింగ్ వాహనాలు, ప్రమాద బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు చేర్చడం కొరకు అంబులెన్స్‌లు, ప్రమాద వాహనాలను తొలగి ంచేందుకు వాహనాలను లాగడం కొరకు క్రేనస్లు, రోడ్డు వినియోగదారుల కోసం బస్ షెల్టర్లు, హైవేపై వివిధ ప్రదేశాలలో ట్రక్ లే బేలు వంటి వివిధ సౌకర్యాలను అందించారు.

అందులో భాగంగా అనంతపురంనగరంలో ఎన్‌హెచ్ ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ జీవన్ లాల్ మీనా 9 నూతన అంబులెన్స్‌లను ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన 15 నుంచి 20 నిమిషాలలోపు ప్రమాద ప్రదేశానికి చేరుకోవాలని, గోల్డెన్ అవర్ సమయంలో వాటిని సమీప ఆసుపత్రికి తరలించడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఇప్పుడు, అంబు లెన్స్‌లను పైన పేర్కొన్న వివిధ స్ట్రెచ్లలో అనగా కర్నూలు జిల్లా లోని హాలహర్వి టోల్ ప్లాజా, అనంతపురం జిల్లాలోని జల్లిప ల్లి, వడ్డుపల్లి జోడి ధర్మవరం టోల్ ప్లాజాలు, శ్రీసత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి, యర్ర దొడ్డి, చోళసముద్రం టోల్‌ప్లాజా వద్ద మోహరించబడుతున్నాయి. అలాగే నేషనల్ హైవేలో ప్రమాదం జరిగితే వెంటనే 1033కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన్ లాల్ మీనా ప్రాజెక్టు డైరెక్టర్, సుబ్రమణ్యం టీం లీడర్, అసిస్టెంట్ మేనేజర్లు యం.నాగహ్రు పీకేష్, ఎ.శ్రావణ్‌కుమార్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో విలువలతో జీవించటం చాలా అవసరం

- వృద్దులకు దుప్పట్లు, బోజనం ప్యాకెట్లను పంపిణీ చేసిన హోంగార్డు సునీల్‌రాజు

వృద్దులకు దుప్పట్లు బోజనం ప్యాకెట్లను అందజేస్తున్న దృశ్యం.

పామిడి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త

సమాజంలో విలువలతో జీవించటం చాలా అవసరమని హోంగార్డు సునీల్‌రాజు పేర్కొన్నారు. పామిడి పోలీస్‌స్టేషన్ నందు హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సునీల్‌రాజు తన కుమార్తె షాలినీ పుట్టినరోజును పురస్కరిం చుకుని సతీమణి మహిమ, కుమార్తె షాలినీతో కలిసి మంగళవారం కొత్త బస్టాండ్, ప్రభుత్వాసుపత్రి ప్రాంతాల్లో తలదాచుకుంటున్న వృద్దులకు దుప్పట్లు, బోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా హోంగార్డు సునీల్‌రాజు మహిమ మాట్లాడుతూ ప్రతిఏటా మా కుమార్తె షాలినీ పుట్టిన రోజున ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతామని అందులోబాగంగానే వృద్దులకు దుప్పట్లు, బోజనం ప్యాకెట్లను అందించామని తెలిపారు. జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవుని సేవకు, ఎవరూలేని అనాదలు, వృద్దులకు వినియోగించటం ద్వార దేవుని కృఫ కొంత వరకైనా మనపై ఉంటుందన్నారు. తోటి వారికి తోడ్పాటును అందించి నప్పుడే మానవ జన్మకు సార్థకం ఏర్ప డుతుందని తెలియజేస్తూ అందువల్ల ప్రతి ఒక్కరూ ఆదిశగా ముందుకు సాగా లని కోరారు. దుప్పట్లు, బోజనం ప్యాకె ట్లను అందించిన హోంగార్డు సునీల్‌రాజు, మహిమ, షాలినీలకు వృద్దులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పామిడిలో వాలంటరీలకు జగనన్న చేదోడు..?

పామిడి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త

పామిడి గ్రామపంచాయతీ పరిదిలోని కొందరు వార్డు వాలంటరీలు జగనన్న చేదోడు పథకం లబ్దిదారులుగా ఎంపికయ్యారన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. రాష్ట్రంలోని అన్నివర్గాలకు ఆర్థికంగా చేయూతనందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగనో మ్రహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తూ నే ఆయావర్గాల బ్యాంకుఖాతాలకు సైతం నగదును జమ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

ఈక్రమంలో జగనన్న చేదోడు పథకం బాగంగా జనవరి 30న వినుగొండలో జరిగిన సభలో బటన్‌నొక్కి చేతి వృత్తిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.10 వేల చొప్పున జమ చేశారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కొచ్చిన సచివాలయాల వ్యవస్థలో బాగస్వామ్య వార్డు వాలంటరీలుగా ఎంపికై ప్రభుత్వం నుండి వేతనాలను పొందుతున్న పట్టణానికి చెందిన కొందరు వార్డు వాలంటరీలు జగనన్న చేదోడు పథకం లబ్దిదారులుగా ఉన్నారన్న ఆరోపణలు బలంగానే వినిపి స్తున్నాయి. జగనన్న చేదోడు పథకం ద్వార బ్యాంకుఖాతాలో నగదు జమ కాగానే లబ్దిదారునిగా ఉన్నటువంటి వాలంటరీలు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ చేరోసగం అన్నటువంటి ఒప్పందం కుదిరిందన్న విమర్శలున్నాయి. పామిడి పట్టణానికి చెందిన జగనన్న చేదోడు పథకం లబ్దిదారుల వివరాలను అధికారులు వెల్లడిస్తే అందులో ఎంతమంది వాలంటరీలు లబ్దిదారులుగా ఉన్నారన్నది బహిర్గతమయ్యే అవకాశం ఉంద న్నది పలువురి వాదన. వార్డు వాలంటరీలుగా ఎన్నికై ప్రభుత్వం నుండి వేతనాలన్న పొందుతున్న వారు జగనన్న చేదోడు పథకంలో లబ్దిదారులుగా ఎలా ఎంపికయ్యా.. వార్డు వాలంటరీలకు జగనన్న చేదోడు పథకం వర్తిస్తుందా.. అన్నది తేలాల్సి వుంది.

గ్రామ సచివాలయాలు తనిఖీ చేసిన డిఎల్‌డిఓ ఓబులమ్మ

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఎల్‌డిఓ ఓబులమ్మ

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని చక్రాయుపేట, పెరవలి గ్రామ సచివాలయాలను బుధవారం డిఎల్‌డిఓ ఓబులమ్మ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సమస్యలు లేకుండా నిరంతరం సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం పెరవలి జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్‌వడీ కేంద్రాలను తనిఖీ చేసి విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపిడిఓ నిర్మలాకుమారి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నగదును అందజేస్తున్న దృశ్యం

గార్లదిన్నె,

ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని పాతకల్లూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా డయాలసిస్‌తో బాధప డుతూ ఉన్నటువంటి వెంకట మరణి ంచడం జరిగింది. అతని అంత్యక్రియలకు వైఎస్ఆర్‌సిపి నాయకులు వైఎస్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో 5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమల శ్రీనివాసులు, ఏ.వీరయ్య, కొండూరు పుల్లారెడ్డి కురువ కిష్ణ న్న ఉప్పలపాటి బ్రహ్మానందరెడ్డి పిల్లల సింగరా పిల్లల కిష్ణ గోసు రఘు నాథరెడ్డి, వాయు పుత్ర పవన్, ఎస్సీ ప్రసాద్, పెయింట్ ప్రభాకర్ బుడగ జంగం గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ సారధులను ఎంపిక చేసిన ఎంపిపి

గృహ సారధులతో మాట్లాడుతున్న ఎంపిపి

రాప్తాడు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పార్టీ అధిష్టానం మేరకు ప్రతి ఒక్క సచివాలయంలో ఉన్న వాలెంటీర్‌కి ఇద్దరు గృహ సారధులు నియమించమని చెప్ప డం జరిగింది. ఈ సందర్భంగా రాప్తాడు మండలం బొమ్మేపర్తి సచివాలయం పరిది లోని, బొమ్మేపర్తి పంచాయితీ, బుక్క చర్ల పంచాయితీలో ఉన్న వాలెంటీర్‌లకు గృహ సారధులను ఎంపిక చేసిన ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, ఈ కార్యక్రమంలో బొమ్మేపర్తి సర్పంచు ఆనంద్‌రెడ్డి, బుక్కచర్ల పురుషోత్తంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అశ్వర్థప్ప, సచివాలయ కన్వీనర్లు విజయభాస్కర్‌రెడ్డి, గురునాథరెడ్డి, డీలర్ అప్పిరెడ్డి, వెంకటరామిరెడ్డి నరసింహారెడ్డి, లక్ష్మిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్పీ భవ్య కిషోర్‌ను సన్మానించిన ఎంఈఎఫ్ నాయకులు

.డిఎస్పీని సన్మానిస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

కదిరిటౌన్,

ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

కదిరి డిఎస్పీ భవ్య కిషోర్‌కు బుధవారం ఎంఇఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పోలీసు విభాగంలో ఉత్తమ సేవలు అందించిన కదిరి డిఎస్పీ భవ్య కిషోర్‌కు సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ చేతుల మీదుగా గణతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ సేవా అవార్డును ప్రధానం చేశారు. ఉత్తమ సేవా అవార్డు గ్రహీతకు ఎంఇఎఫ్ నాయకులు నాగేంద్ర, ఉపాధ్యక్షులు చిన్నప్పయ్య, ముఖ్య సలహాదారులు యల్లమరాజు, పవన్ కుమార్, నాగరాజులు, డిఎస్పీకి దుశ్శాలువాతో సత్కరించి పూలమాలలతో సత్కరించారు.

గంగపుత్రుల ఆరాధ్యుడు భీష్మ

సమావేశంలో మాట్లాడుతున్న బెస్త సంఘం నాయకులు

శింగనమల,

ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు కెవి.రమణ, జిల్లా కార్యదర్శి భాస్కర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రంగరాశయ చెరువులో గంగపుత్రుల ఆరాధ్యుడు భీష్మ జయంతి వేడు కలు నియోజకవర్గ బెస్తకార్య దర్శి నారాయణస్వామి, బలిజ సంఘం మండల అధ్యక్షులు కృష్ణమూర్తి, శింగనమల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భీష్ముడు సత్యవర్ధ నుడు, పరాక్రముడు ఆయన జయంతి సందర్భంగా ప్రజలందరికీ భీష్మ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త క్రిష్ణమూర్తి పాపన్న, బెస్త సుబ్బయ్య, వెంకటరమణ, ఓబులేసు, బెస్త శివశంకర్, బెస్త షేక్షావలి, తిరుపాల్, నాగముని తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Prl. Senior Civil Judge, ANANTAPURAMU
O.S.No: 129/2021

Between :
Gamini Radha ... Plaintiff
Vs
M/s Sukeerthi Constructions rep. by its Partners i.e. P.Himabindu & others .. Defendants

Notice to Defendants

1. P.Himabindu,W/o P.Jeevan kumar reddy, **2.** P.Jeevan kumar reddy, S/o Ayapa reddy, R/o D.No.6-314, Azad Nagar, Ananthapuramu. **3.** D.Murali krishna, S/o D.Venkateswara reddy, D.No. 6-314, Azad Nagar, Ananthapuramu.

పై దావాలో ప్రతివాదుల హాజరు నిమిత్తము పై కోర్టులో 17/02/2023వ తేదీ ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గాని, లేక వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టు ఉత్తర్వు మేరకు)

అల్లు నారాయణప్ప, అడ్వకేట్
అనంతపురము. సెల్ : 9908616177

పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి గడపకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడంతో ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని ప్రజలందరు సంతృప్తి వ్యక్తం చేయడం జరుగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం అనంత రూరల్ మండలంరుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,మేయర్ వసీం, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, మండల,స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటీంటీకి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను,వృద్దులను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగింది.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీక ంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు.అనంత మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్దితో పాటు సంక్షేమ విప్లవం కొనసాగు తుంద న్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తు న్న ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తోందన్నారు .ప్రజలకు ఏమి కావాల్లో ముందుగానే అంచనా వేస్తు జగనన్న వివిధ సంక్షేమ పథకాలు చేపట్టడడం జరుగుతుం దన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాగే పరశురాం, ఆలమూరు శ్రీనివాసరెడ్డి,ప్రకాష్‌రెడ్డి, లోకేనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపిగుజ్జులవరలక్ష్మిఈశ్వరయ్య, వైఎస్ఎంపివి బాలాజీ,రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆశాబీ,ఉపసర్పంచ్‌నరేంద్రరెడ్డి, ఎంపిటిసిలు మహబూబ్‌బీ, ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణమ్మ,మహిళా నాయకు రాలుకృష్ణవేణీ,, వైకాపా నాయకులు ఎం ఎస్ఎస్‌సాధిక్, పురుషోత్తం, మాజీ సర్పంచ్ కుళ్లాయప్ప, వెంకటరామిరెడ్డి, వెంకటేష్ నాయక్,విజయ్, రామ కృష్ణ, నవీన్, కొండద, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి,లక్ష్మినారాయణ, సంజీవులు, పద్మావతి, గోవింద్‌రెడ్డి,నాగరాజు,వెంకటరాముడు,అధికారులు ఎంపిడిఓ బాబాఫక్రుద్దీన్, వెంకటస్వామి, శ్రీవాసులురెడ్డి, అంజినేయులు, నల్లప్ప, పంచాయితీ కార్యదర్శి నర సింహరెడ్డి ,స్థానిక నాయకులు,సచివాలయ సిబ్బంది,వార్డు సభ్యులు, వలం టర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

మీ కళ్లముందే మీ పతనం చూస్తున్నారు..!

- టికెట్లిప్పించే స్థాయి నుంచి టికెట్లు అడుక్కునే స్థాయికి దిగజారారు

- జేసీ సోదరులపై బాబాయి, అబ్బాయిల ఘాటు విమర్శలు

తాడిపత్రి, ప్రభాతవార్తః విధి చాలా బలీయమైనదని, జేసీ సోదరులు టికెట్లు ఇప్పించే స్థాయి నుంచి టికెట్లు అడుక్కునే స్థాయికి దిగజారడమే ఇందుకు నిదర్శనమని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విమర్శించారు. పెద్దవడుగూరు మండలం మేడిమాకులపల్లిలో సాగుతున్న ప్రజా సంక్షేమ యాత్రను వేదికగా చేసుకొని బాబాయి కేతిరెడ్డి పెద్దారెడ్డి, అబ్బాయి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిలు జేసీ సోదరులపై బుధవారం ఘాటైన విమర్శలు చేశారు. రాజకీయంగా అడ్డువస్తారని తన తండ్రిగారిని జేసీ సోదరులు చంపించారని, ప్రస్తుతం దానికి ప్రతిఫలం అనుభవి స్తున్నారని ధర్మవరం ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాడిపత్రి నియోజ కవర్గం జేసీ సోదరుల కబంద హస్తాల్లో ఉండేదని, గ్రామాల్లో గొడవలు సృష్టించి ఏదో ఒక గుంపు తమ వద్ద పడి ఉంటుందులే అనే ధోరణితో అభివృద్ధి శూన్యంగా తయారు చేశారని వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు. మీడియా జేసీ సోదరులను తెదేపా సీనియర్ నాయకులని సంబోధిస్తూ ఉంటోందని, వారు ఏ విధంగా తెదేపా లో సీనియర్ నాయకులని ఆయన ప్రశ్నించారు. తెదేపాలోకి రాక మునుపు ఎందరో తెదేపాకు చెందిన వారిని చంపి, తెదేపాను నాశనం చేసి ఎదుగు కుంటూ వచ్చిన జేసీ సోదరులను తెదేపా సీనియర్ నాయకులని సంబోధిస్తే ఎన్నో ఏళ్లు తెదేపాను నమ్ముకుని నష్టపోయినవారు ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. తెదేపాకు సిద్ధాంతాలు లేవని, ఆ పార్టీని నమ్ముకొని నాశనమైన వారి కంటే ఆ పార్టీ ప్రయోజ నాలే ముఖ్యమని ఆయన ఎద్దేవా చేశారు.సేవ్ తాడిపత్రి అంటూ రాజకీయాల కోసం దిగజారి పోతున్నా రని, రాజకీయంగా కట్టెతో దొబ్బితే తప్ప ముందుకు కదల్లేని చేవలేని కొడుకులను ముఖ్యమంత్రిని చేయాలని అక్కడ చంద్రబాబు, ఇక్కడ ఎమ్మెల్యేను చేయాలని ప్రభాకర్‌రెడ్డి ఆశిస్తూ నరకం అనుభవిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో జేసీ సోదరులు చేసిన పాపాలు వెంటాడుతున్నాయని, మా చిన్నాన్నతో పాటు ఇతరుల సాయం లేకుండా పది అడుగులు నడిస్తే చాలని హేళన చేశారు. జేసీ సోదరులకు రాజకీయ మంటే పెత్తనం చేయడమే తప్ప ప్రజ లకు సేవ చేయడంకాదని ఆయన పేర్కొ న్నారు. మా చిన్నాన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ సోదరులకు సరైనోడని, ఏ చెప్పుతో కొడితే ఏ దయ్యం వదులు తుందో మా చిన్నాన్నకు బాగా తెలుసని ఆయన వ్యం గ్యోక్తులు విసిరారు. నమ్ము కున్న ప్రజలకు మంచి పాలన అందించడా నికి పైన జగన్‌మోహన్‌రెడ్డి, కింద కేతిరెడ్డి పెద్దారెడ్డి ఉన్నారని తెలిపారు. జేసీ సోదరులు 35 ఏళ్లలో ప్రజలను కలిసేందుకు ఎన్నిసారు వచ్చారు, ఎలా హేళనగా మాట్లా డారో ఇక్కడి ప్రజల కు తెలియనిది కాదని, మా చిన్నాన్న ఎన్నిసార్లు వచ్చారో ఎలా మాట్లాడారో మీకు తెలుసని అన్నారు. గత ఎన్నికల్లో పెద్దవడు గూరు మండల ప్రజలు 6 వేలకు పైగా మెజారిటీ ఇచ్చారని, భవిష్యత్తులో అంతకు మించి ఆదరి స్తారని, అందుకు కేతిరెడ్డి కుటుంబం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి మీడియా ముందు ప్రతిసారీ మీసాలు చూపిస్తుంటాడని, బొద్దింకకు కూడా మీసాలు ఉంటాయని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎగతాళి చేశారు.

ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

సంక్షేమయాత్రలో మాట్లాడుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

సుస్థిరాభివృద్ది సూచీల్లో మెరుగవ్వాలి..జిల్లాకలెక్టర్

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 01 ప్రబాతవార్త

సుస్థిరాభివృద్ది సూచీల్లో జిల్లా మెరుగవ్వాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులతో పేర్కొన్నారు.ముఖ్యంగ ఆరోగ్య సూచీలైన మాతా,శిశు మరణాలరేటు,విద్యా సూచీల డ్రాపవుట్ నిష్పత్తిలను తగ్గించాలన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సచివాలయం-1 సందర్శించారు.ఈ సందర్బంగ జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో విద్య,వైద్యం రంగాలకు సంబందించిన అంశాల పై సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో మాట్లాడుతు వైద్యం,విద్యా సూచీలు మెరుగు పడాలంటే అనేక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు.ముఖ్యంగా ప్రాథమిక అంశాల గురించి సమాచార సేకరణ నమోదు కీలకం అని వేరు వేరు శాఖలమధ్య వేరు వేరు సమాచారం ఉంటే సమన్వయం లేనట్టే నన్నారు.గర్బిణీస్త్రీలు,శిశువుల జననాలు,ఐదేళ్ళ లోపు పిల్లల ఎత్తు,బరువు.ప్రభుత్వ పాఠశాల్లో డ్రాపవుట్ల వంటి వివరాలు ఒక్కో శాఖవద్ద ఒక్కోరకంగా ఉండకూడద న్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దాదర్ మోహన్‌కుమార్, ఎంపిడిఒ తేజోత్స, సర్పంచు పార్వతి,మనేరి కొండమ్మ, డిఎంహెచ్ఒ వీరబాయి,డీఈవో కృష్ణయ్య, ఐసీడీ ఎస్ పీడీ శ్రీదేవి, బుక్కరాయ సముద్రం పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, వివి దశాఖల అదికారులు పాల్గొన్నారు.

అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

నారా చంద్రబాబునాయుడుతో గుండుమల తిప్పేస్వామి చర్చలు

మడకశిర టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

.తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో నారా చంద్రబాబు నాయుడు కలిసి మడకశిర నియోజకవర్గం పార్టీ బలోపేతంపై రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చర్చించారు. మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలు గుండుమల తిప్పేస్వామి, నారా చంద్రబాబునాయుడుకు వివరించడం జరిగింది. అనంతరం ప్రస్తుతం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం గుండు మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా చురుకుగా పని చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్సీ ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో పని చేసి రాబోయే ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయాలని గుండుమల తిప్పేస్వామికి నారాచంద్రబాబునాయుడు ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా భవిష్యత్తులో పార్టీలో మీకు సముచిత స్థానం కల్పిస్తామని వారు భరోసా ఇచ్చారన్నారు. మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపుపై తీసుకుంటున్న నిర్ణయాలను, ప్రస్తుతం జరుగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో వస్తున్న స్పందనకు సంబంధించిన అంశాలను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాజీ ఎమ్మెల్సీ వివరించారు. ఎన్నికల సమరం ఉందనే విధంగా గ్రామాల్లో ప్రజల సమస్యలపై దృష్టి సారించి పోరాటం చేయాలని నారా చంద్రబాబునాయుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి సూచించినట్లు తెలిపారు.

టిడిపి అధినేతతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సుదీర్ఘ చర్చలు

చంద్రన్న సారధ్యంలో యధాతథంగా సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం

- పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగుజిలుగులు కురిపిస్తాం - ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన సుభిక్షం, సురక్షితం - ఇదేంఖర్మలో స్పష్టం చేసిన పల్లె

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు యధాతథంగా కొనసాగిస్తామని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంలో బుధవారం ఓడీచెరువు మండల పరిధిలోని శేషయ్య గారిపల్లి పంచాయితీలో ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి అనే కార్యక్రమానికి పల్లె ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలు ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పల్లెకు పూలమాలలు వేసి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. పల్లెకు ప్రతి ఇంటిలోనూ నీరాజనాలు పట్టి అపూర్వ ఆదరాభిమానాలు ప్రజలు చూపించారు. అనంతరం పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టిడిపి పట్టం కట్టి ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు అవకాశం కల్పిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో కోటి కాంతులు కురిపిస్తామని తెలిపారు. చంద్రబాబు పాలన లోనే రాష్ట్ర ప్రగతి పురోగమణ దిశగా దూసుకుపోవడానికి అవకాశం ఉందన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన పెద్ద మనిషి రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేశాడన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచేసి రాష్ట్రాన్ని అతలా...కుతలం చేసిన ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రికే దక్కిందని పల్లె ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం అధికార పార్టీ నాయకులు కార్యకర్తల పరమయ్యా యన్నారు. నిజమైన, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష పండులా చేసిన ఘనత అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకే దక్కిందని తీవ్రస్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో టిడిపి గెలుపుకు సాకారం అందిస్తే సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. మరీ ముఖ్యంగా గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్‌కానుకతో పాటు అన్నా క్యాంటీన్‌లు, చంద్రన్న భీమా, చంద్రన్న పెళ్లి కానుక వంటి వినూత్నమైన సంక్షేమ పథకాలు ప్రజలకు నిర్విరామంగా, నిరంతరాయంగా ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. అంతేకాక వీటితో పాటు ప్రస్తుతం అధికార పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభి వృద్ధి పథకాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తామని పల్లె హామీ ఇచ్చారు. అంతేకాక ప్రస్తుతం ఉన్న కార్పోరేషన్ చైర్మెన్‌లు, డైరక్టర్‌లు ఉత్సవ విగ్రహాల్లా ఉండి ఎలాంటి నిధులను కార్పోరేషన్‌లకు కేటా యించకుండా కేవలం వారిని తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడుకుని వదిలి పెట్టారన్నారు. ఏరుదాటాక తెప్ప తగులబెట్టిన చందాన వైకాపా ప్రభుత్వం చేసిన నిర్వాకానికి తాము చెక్‌పెడతామన్నారు. ఇందులో భాగంగా ప్రతి కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు అభివృద్ధే ధ్యేయంగా టిడిపి అధినేత చంద్రబాబు సారధ్యంలో ఈ వర్గాలను పురోగమణదిశగా ముందుకు తీసుకుపోతామని పల్లె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టిడిపి నాయకులు రాజారెడ్డి, ఆంజనేయులు, గంగాద్రి, కరుణాకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, అంజన్‌రెడ్డి, మండోజి ఆరీఫ్‌ఖాన్, చాంద్‌బాష, షబ్బీర్, అంజనప్ప, ప్రసాద్, ఇర్షాద్, అబ్లు, వెంకటరమణ, కుమార్ రాయల్, మస్తానమ్మ, చంద్రాయుడు, కొండే ఈశ్వరయ్య, జయచంద్రారెడ్డి, జాకీర్, మాజీ సర్పంచ్ షఫీ, చలపతి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇదేంఖర్మ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న పల్లె

నారా లోకేష్‌ను సత్కరించిన అనంత వడ్డెర్లు

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలో కొనసాగుతోంది. బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర సంఘం నాయకులు నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. పాదయాత్రలో భాగంగా ఇటీవల వడ్డెర్లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నారా లోకేష్, వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యతతోపాటు వడ్డెర కార్మికులకు ప్రమాధ భీమా రూ.10 లక్షలు, 50 ఏళ్లకు పింఛన్ సౌకర్యం, సత్యపాల్ కమిటీపునరుద్దరిస్తామని హామీలిచ్చిన నేపథ్యంలో యువ నేత నారా లోకేష్‌ను వడ్డెర సంఘం నాయకులు పాదయాత్రలో గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి ఎమ్మెల్యే, ఎంపిపిలుగా, ఎమ్మెల్సీ లుగా తదితర రాజకీయ పదవుల్లో ప్రవేశాలు కల్పిస్తామని, వడ్డెర్ల అభివృద్ధి కోసం కృషి చేస్తామని నారా లోకేష్ హామీనిచ్చారన్నారు. ఇందులకు రాష్ట్రం లోని వడ్డెర్లందరూ టీడీపీ బలోపేతానికి కృషి చేసి పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దళవాయి వెంకటనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపిటి కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షులు సిమెంట్ పోలన్న, జిల్లా కోశాధి కారి దళవాయి పెద్ద మారెప్ప, కళ్యా ణదుర్గం నాగరాజు, ఉరవకొండ నారాయణ స్వామి, బాల అంకన్న, పాపంపల్లి గోవిందు, ఎర్ర వంకపల్లి శ్రీరాములు, గంగులప్ప, యువజన నాయకులు విజయ్‌కుమార్, వెంకటేషులు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను సత్కరిస్తున్న వడ్డెర్ల సంఘం నేతలు

పంచెకట్టు పెద్దన్నకు ప్రజాభిమాన వెల్లువ..!

(మొదటి పేజీ తరువాయి) రేకెత్తిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు. వైకాపాకు చెందిన జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు పక్క మండలాల నాయకులు, కార్యకర్తలు తమ సంఘీభావాన్ని తెలుపుతూ యాత్రను మరింత చర్చనీయాంశంగా మారుస్తున్నారు. పెద్దవడుగూరు మండల నాయకులు ఈ ప్రజా సంక్షేమ యాత్రను ప్రతిష్టాత్మకంగా భావిస్తుండటంతో పెద్దారెడ్డిపై ప్రజాభిమానం వెల్లువెత్తుతోంది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు, ముఖ్యంగా మహిళల నుంచి పెద్దారెడ్డికి హారతులు, పూల జల్లులు స్వాగతమిస్తున్నాయి.

: ప్రత్యర్థులకు అందనంత దూరం..!

మరో ఏడాదిన్నరలో సాధారణ ఎన్నికలు జరగనుండటంతో నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సంక్షేమం, అభివృద్ధిపై దృష్టిసారిస్తేనే జనాదరణ ఉంటుందని నాయకులు గ్రహించాల్సి ఉంటుంది. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ఇంటింటికి వెళ్లి నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లోని ప్రజలకు చేరువైన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యర్థులకు అందనంత దూరం ప్రయాణం చేశారు. మండలాల వారీగా ప్రజా సంక్షేమ యాత్ర ప్రారంభించి పల్లెలను చుట్టేస్తూ ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని తల పింప చేస్తున్నారు. 2019 ఎన్నికలు ముగిసింది మొదలు నేటి వరకు పెద్దగా రాజకీయ కార్యక్రమాలేవీ చేపట్టని ప్రత్యర్థులు ఎమ్మెల్యేను రాజకీయంగా ఎలా ఎదుర్కొంటారా అని జనం చర్చించుకుంటున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో పల్లెల్లో ఎమ్మెల్యే, జనచైతన్య యాత్ర పేరుతో ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి పట్టణంలోనూ ప్రజలతో మమేకమవుతుండటం ప్రత్యర్థి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోంది. ప్రత్యర్థి పార్టీ కేడర్ నిస్సహాయ స్థితికి చేరుకుంటోందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

రైతు కూలీలతో ఎమ్మెల్యే మాటా మంతి..!

సంక్షేమ ఫలాలు లబ్దిదారుల దరికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) 98.55 శాతం పై చిలుకు హామీలను నెరవేర్చారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తున్నారన్నారు. దేశంలోనే ఏపి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా చూస్తూ పలు రాష్ట్రాల్లో జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వారి రాష్ట్రంలో కూడా అమలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లోమరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి వర్గానికి మంచి చేసే కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. గతంలో పని చేసిన ఏ పార్టీని కూడా ఇలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ముఖ్యమంత్రిపై బురద జల్లే కార్యక్రమాలను మానుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ సమన్వయ కర్త ఎస్ఎండి ఇస్మాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీరా సాధిక్, వైస్ చైర్మన్లు కొమ్ము గంగాదేవి, కౌన్సిలర్ కిన్నర కళ్యాణ్, మురళీ, కాశీం, కన్వీన్ ఓం ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు ఉన్న సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

జిల్లా ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పదోన్నతి పొందిన ఏఎస్సైలు

అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఎఎస్సై

ఎస్పీకి కృతజ్ఞతలు తెలిజయేస్తున్న ఎస్సై

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా డీసీఆర్బిలో పని చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ రామ్మోహనరెడ్డికి ఏఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లిని, అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడులను రామ్మోహనరెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. డీసీఆర్బి సిఐ విశ్వనాథచౌదరి, ఎస్‌బి సిఐ చక్రవర్తి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్ తదితరులు వెళ్లి ఎస్పిని కలిసి హర్షం వ్యక్తం చేశారు.

ఈ నెల 3న మెగా జాబ్ మేళా

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ, సీడాప్, ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్, కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అనంతపురం ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 3న మెగా జాబ్‌మేలా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.పి.శంకరయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 10, ఇంటర్, డిప్లమో, డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు అర్హులైన వారు, వీరికి 10000 నుంచి 25వేల వరకు వేతనం ఉటుందని తెలిపారు. పెనుకొండ, హిందూపురం, బెంగుళూరు, హైదరాబాద్, అనంతపురంలో ఉద్యోగం చేయవలసి ఉంటుందన్నారు. ఉద్యోగానికి హాజరయ్యే వారు తమ బయోడేటాతో పాటుగా ఆధార్‌కార్డు, విద్యాధృవ పత్రాల తీసుకుని ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఆర్‌బి.జివై/ఓవివిటిపిఈలో రిజిస్టార్ చేసుకోవాలన్నారు.

సైబర్ కేసుల దర్యాప్తులో వేగవంతం చేయండి

- జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి సైబర్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశించారు. జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి పోలీసు అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లతో బుధవారం ఎస్పీ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంబంధిత నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలను అరికట్టే విషయాలపై సమగ్ర దర్యాప్తు కోసం నైపుణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న కొత్త సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. సైబర్‌నేరాల దర్యాప్తులో ఉపయోగించాల్సిన నూతన టూల్స్ మీద నైపుణ్యం పెంపొందిం చుకోవా లని, త ద్వారా ప్రజలకు సకాలంలో న్యాయం చేయగలమన్నారు. సైబర్ క్రైం నేరాల గురించి ఫిర్యాదు వచ్చినప్పుడు ఏ విధంగా దర్యాప్తుచేయాలి, ఎటువంటి ఆధారాలు శాస్త్రీయ కోణంలో సేకరించాలని సూచించారు.